# బడిలో ఆటుందిరా.....

| | | |
|---|---|---|
| పల్లవి : | బడిలో ఆటుందిరా చిన్నా బడిలో పాటుందిరా | ..2.. |
| | ఆడుతు పాడుతు ..2.. ఎగురుతు దుంకుతు | ..2.. |
| | ఆడుతు పాడుతు ఎగురుతు దుంకుతు | |
| | అక్షరాలు నేర్చుకుందాం | ..బడిలో.. |
| చరణం: | ఒకటవ అక్షరమే చిన్నా | |
| | 'అ' అంటే అమ్మ కదా | ..ఒకటవ.. |
| | దేహమిచ్చిన తల్లి ప్రాణమిచ్చిన తల్లి | |
| | మము గన్న దైవమురా | ..దేహమిచ్చిన.. |
| | | ..బడిలో.. |
| చరణం: | రెండవ అక్షరమే చిన్నా | |
| | 'ఆ' అంటే ఆవు కదా | ..రెండవ.. |
| | ఆవు పాల కన్నా అమ్మ పాల కన్నా | |
| | మించినది ఇంకేదిరా | ..ఆవు పాల.. |
| | | ..బడిలో.. |
| చరణం: | మూడవ అక్షరమే చిన్నా | |
| | 'ఇ' అంటే ఇల్లు కదా | ..మూడవ.. |
| | ఉన్న వారికైనా లేని వారికైనా | |
| | ఇల్లంటూ ఉండాలిగా | ..ఉన్నవారికైనా.. |
| | | ..బడిలో.. |
| చరణం: | నాల్గవ అక్షరమే చిన్నా | |
| | 'ఈ' అంటే ఈగ కదా | ..నాల్గవ.. |
| | ఇంటి ఇంటి లోన వీధి వీధి లోన | |
| | ఈగమ్మ కథ విన్నారా | ..ఇంటి ఇంటి.. |
| | | ..బడిలో.. |

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com